


# చిట్టడవిలో భవంతి

జె. మంగమ్మ

"అదంతా పెద్ద కథ. జరిగింది ఒకటి కాదు; రెండు హత్యలు!!" దించిన తల ఎత్తకుండా చెబుతున్నాడు మాధవుడు.

"అదెలా జరిగింది?" ఆశ్చర్యం, ప్రశ్న— రెండూ మిళితమయ్యాయి స్నేహితుని రెండు మాటల్లో.

"ఇది డిటెక్టివ్ కథ కాదు. ఉన్న మాట చెబుతున్నాను" అని మెల్లగా ప్రారంభించాడు.

దాదాపు ఇరవై రెండేండ్ల నాటి మాట. అక్టోబరు— నవంబరు ప్రాంతం. చలికాలం ప్రారంభమైన రోజులు. మాధవుడు ప్రాక్టీసుకోసం వెంకటాపురం చేరాడు. మరీ జనం ఉండే చోటు నచ్చదు. వూరికి దగ్గరలో మంచి తోట ఉండే బంగళాలో ఉన్నాడు. వెంకటాపురానికి డాక్టరుగా ప్రతిదినం వెడుతూ వస్తూ ఉంటాడు. గుర్రంమీద వెళ్ళి రావడానికి ఖర్చేముంది? ఎలాగూ గుర్రాన్ని మేపాలి కదా. పిల్లలకు స్వారి అంటే చాలా సరదా. హుషారుగా పెరిగింది నిమ్మి... నా నిమ్మికి ఇల్లు చాలా నచ్చింది.

వెంకటాపురం వెళ్ళే దారిలో ఒక ప్రక్కగా చిట్టడవి ఉంది. ఒకప్పుడు దట్టమైన అడవి ఉండేదేమో కానీ ఇప్పుడు అక్కడక్కడ రెండు మూడు గుబుర్లు, తోపులు మాత్రమే ఉన్నాయి. చెల్లెలిని కూడా సరదాగా వెంకటాపురం తీసుకుని వెళ్ళే వాడు మాధవుడు ఒక్కొక్కసారి. చెట్ల గుబుర్లలో దీక్షగా చూచిన వారికి మాత్రమే కనబడేది ఒక తెల్లటి భవంతి. దాన్ని చూచినప్పుడల్లా అడుగో భూత్ బంగళా అనేది నిమ్మి.

అవును మరి. ఎప్పుడూ మనుష్యులు కనబడరు. అలికిడి వినబడదు. ఆ భవంతిలో ఎవరూ లేరేమో. అన్నా చెల్లెలూ కబుర్లాడుకుంటూ ఇల్లు చేరేవారు.

"ఉంగరాలు ఇక్కడే వదిలేశావు."

"స్కార్ఫ్ కుర్చీ మీదే ఉండిపోయింది."

"పెన్ కాప్ కదూ. ఇక్కడుంది."

"కొంగు తగులుకుంది గులాబి మొక్కకు."

ఇలా హెచ్చరించాలి చెల్లెలిని ప్రతిసారి. విని పించుకున్నట్టే ఉండదు. చెల్లిని చూసి మురిసిపోతూ ఉండేవాడు మాధవుడు. చిన్నప్పటి నుంచి అదే పని. ఏదో ధ్యానంలో ఉంటుంది. ఎవరితోనూ ఎక్కువ మాట్లాడదు. పరధ్యానంగా కనబడుతుంది. అమాయకురాలు. ప్రపంచమే తెలియదు. కేర్‌లెస్ బ్యూటీ మా చెల్లెలు. తన కోసం ఇతరులు పని చేస్తే పిల్లలకు సరదాగా ఉంటుంది. ఎవరినీ ఏమీ అనదు. కోపం మనిషిలోనే కనబడదు. ఇంటి పనులన్నీ గౌరిమీద వదిలిపెట్టారు. వెంకటాపుర మార్కెట్లో ఏం జరిగేదీ గౌరి తెలుసుకుంటుంది. ఇంట్లో పనులు చేస్తూ అవన్నీ చెప్పుకుంటూపోతుంది ఎవరున్నా వినీ, వినకనీ.

తెల్లవారింది. వాకిట్లో డెక్కల చప్పుడు విని మాధవుడు మేడ దిగాడు. వాకిట్లో నిలబడిన గుర్రాన్ని, వచ్చిన మనిషిని చూచాడు.

"డాక్టరు బాబూ! వెంటనే రావాలండి."

"అసలు ఏం జరిగింది?"

"జ్వరంతో ఒళ్ళు సలసల కాగుతూ ఉందండి" అని చెప్పిన కొత్త మనిషిని అడిగాడు మాధవుడు —

"ఇల్లెక్కడ?"

"వెంకటాపురం దారిలో చిట్టడవిలో."

మాధవుడు సరేనన్నట్టు తల పంకించాడు. తాను ప్రతిరోజూ వెళ్ళేదారి అది. చిట్టడవిలో చెట్లచాటున ఉన్న తెల్లటి భవంతి గుర్తొచ్చింది. ఐదు నిమిషాల్లో బయలుదేరాడు. ముందుగానే అక్కడికి చేరుకున్న రాము డాక్టరు గారి గుర్రాన్ని కూడా నీడన కట్టివేశాడు. రాము వెనక మాధవుడు నడుస్తూ ఉంటే నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ నడిచినట్టుంది. భవంతి చుట్టూ చెట్లున్నాయి. అయితే ఆ తోటను ఎవరైనా శుభ్రపరచి ఎన్ని రోజులు, నెలలయిందో చెప్పడం కష్టం. భవంతి తలుపులు, కిటికీలన్నీ తెరిచే ఉన్నాయి. ఇంట్లో మరీ నిశ్శబ్దంగా ఉంది. బల్లలు, కుర్చీలు ఏమీ లేవు. తివాచీలు అసలే లేవు. రాము మెల్లగా మేడ మెట్లెక్కుతున్నాడు. రామును వెంబడించిన మాధవుడికి ఏమీ అంతు పట్టలేదు.

గదిలోకి కొత్త చలిగాలి వీస్తోంది. ఒక మూల చిన్న చలిమంట వేశారు. కణకణ మండే నిప్పులు కాకపోయినా గదిని వెచ్చగా ఉంచేందుకు ప్రయత్నం జరిగింది. "మా గోవిందుకు సుస్తీ చేసిందండీ" అంటూ మంచం మీద మనిషికి కప్పిన రగ్గును తొలగించాడు రాము. మాధవుడు గోవిందుని వాడి చూశాడు. గోవిందుని పరీక్ష చేశాడు. మనిషి వణికిపోతున్నాడు. అది మ్యాలేరియా జ్వరం.

ఆ దారిన వెళ్ళేటప్పుడో, వచ్చేటప్పుడో ఒకసారి మాధవుడు గోవిందుని చూడకుండా ఉండడు. జ్వరం ఎప్పుడో నయమయింది. జ్వరం పుణ్యమా అని ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు.

"నీకు ఒంటరితనం అనిపించదా?"

"అలవాటయిపోయింది. నా వాళ్ళుగా ఉండగా ఈ అడవంతా మాదే. మాకు ఎంతో పొలం ఉండేది. ఇప్పుడు అన్నీ పోయాయి. ఈ అడవి కొంత మిగిలింది. ఎక్కడో కొంత పొలం ఉంది. అదే ఆదాయం!"

"రాము ఏడీ?"

"అడవిలో కుందేళ్ళు పట్టేందుకు వెళ్ళాడు."

స్నేహితునికి తన గురించి, చెల్లెలి గురించి ఎన్నో కబుర్లు చెప్పాడు మాధవుడు.

"నా భార్య ఉండగా అడవి బాతులను పట్టుకొచ్చే వాడిని."

"ఆమె ఏమయింది?"

"ఇంకొకనితో లేచిపోయింది. నే నేమో చచ్చి

పోయిందనే లెక్క కడుతున్నాను."

ఇంతటి నిజాన్ని దాచుకోకుండా ఎలా చెప్పాడని మాధవుడు ఆశ్చర్యపోయాడు.

'పాపం, గోవిందుకు ఎవరూ లేరు' అని మనసులోనే జాలి పడ్డాడు.

ఒక రోజు మాధవుడు బయలుదేరుతూ ఉండగా నిర్మలకూడా బయటవే [illegible] చేరగిలబడి.

"వస్తావా నిర్మా?"

"మీ స్నేహితుని ఇంటికా? నేను రాను బాబూ."

"సరదాగా రాకూడదూ?"

"ఏముందక్కడ? చెప్పావుగా ఆ మనిషి తీరు..." నవ్వలేదు కానీ కొంచెం పరిహాసించినట్టనిపించింది.

"పోనీ, వెళ్ళి రావమ్మా ఒకసారి" అంటూ అప్పుడే అక్కడికి వచ్చిన గౌరి అన్నా, చెల్లెళ్ళకు చెరొక గ్లాసు పాలు అందించింది.

"ఒకప్పుడు చాలా బాగా బతికిన వారండీ. మా అమ్మ ఆ ఇంట్లో పని చేసేది. గోవిందు భార్య అందగత్తె. ఆ అడవిలో ఉండలేక ఎవరితోనో లేచిపోయింది."

"ఆ ఇల్లు కాదు కాని, అడవి బాగుంటుంది కదూ గౌరీ?"

నిర్మల అడిగిన దానికి అవునన్నట్లు గౌరి తల వూపింది. అన్నయ్యను చూసి జాలేసిందో ఏమో, కాస్త మొండితనం వదిలిందేమో, "సరే పద" అంది నిర్మల.

"గోవిందు మంచివాడే. భార్య లేచిపోతే ఏమీ చేయలేకుండా కూర్చున్నాడు అసమర్థుడు." గౌరి అన్న ఈ మాటలు వినపడీ వినపడనట్టున్నాయి నిర్మలకు. ఇంతలోకే గుర్రాన్ని విప్పుకొచ్చాడు మాధవుడు.

'గోవిందు భార్య లేచి పోయిన మాట నిజమే నన్నమాట' అనుకున్నాడే కానీ పైకి ఏమీ అనలేదు.

ఇద్దరూ ఇలా రావడంతో గోవిందు ఉక్కిరిబిక్కిరయ్యాడు కానీ, ఎప్పటి లాగే సీరియస్‌గా కనపడ్డాడు. పై గదిలో ఉండే కుర్చీలు కింది గదిలోకి వచ్చాయి. తలుపులు, కిటికీలు అన్నీ మూసి పోయి ఉన్నాయి. తెర లన్నవి ఎక్కడా లేవు. నేల మీద తివాచీలు లేవు. ఇంట్లో ఏమీ సామగ్రి లేదు. 'ఏమీ లేని ఈ ఇంట్లో ఎలా ఉంటాం బాబూ' అని మనసులో అనుకున్నా పైకి ఏమీ అనలేదు నిర్మల. పైగా ఎక్కడ చూసినా బూజులు, సాలె గూళ్ళు వేలాడుతున్నాయి. అక్కడ కూర్చోలేక పోయింది. చెట్ల కింద కూర్చుందామంది. మకుటం లేని మహారాణి మాట కాదనే దెవరు?

కబుర్లలో పడ్డారు. గోవిందు చెప్పాడు, తన తండ్రి ఉండగా ఎంతెంతో దూరం నుంచి వేటగాళ్ళు వచ్చేవారని. జింకలు, దుప్పులు, అడవి పందులుకూడా దొరికేవి. కుందేళ్ళు, పిట్టల సంగతి చెప్పనక్కరలేదు.

'ఆ రోజుల్లో వస్తే ఎంత సరదాగా ఉండేదో' అనుకుంది నిర్మల.

తండ్రి పోయాడు. అడవి పోయింది. కొద్ది కొద్దిగా పొలమంతా అమ్మేశాడు. శంకర్ తనకు మంచి స్నేహితుడు. అప్పుడప్పుడు వచ్చేవాడు. ఒకసారి ఇద్దరూ కలిసి ఒక అడవి పందిని తరిమారు. ఇటు తిరిగారు. అటు తిరిగారు. ఎలాగయితేనేం చివరకు దానిని లాక్కొచ్చారు. ప్రతిదీ కంటికి కట్టినట్టు వివరిస్తున్నాడు. కుతూహలంగా కూర్చుని శ్రద్ధగా వింటూ ఉంది నిర్మల. మాధవికి ఎంతో సంతోషంగా ఉంది. ముసి ముసిగా నవ్వుతూ అప్పటికే పెద్దగా ఉన్న కళ్ళు మరింత పెద్దగా చేసింది. మరీ అమాయ[illegible] ఆ రాత్రి అవా[illegible]

[illegible] వర్ణించుకుంటూ నవ్వుకున్నారు.

ఏమంత ఎండగా లేదు. గోవిందు నేరుగా వీళ్ళింటికే వచ్చాడు స్వారీ చేస్తూ. ఆరడుగుల మనిషి పొలంలో నిలబడితే చాలా బాగుందనిపించింది నిర్మలకు. కోటు, పాంటు పాతవే అయినా శుభ్రంగా ఉన్నాయి.

"ఏం లేదు. సరదాగా వచ్చాను. గుర్రంకూడా ఇటే దారి తీసింది.

ఎవరూ ఏమీ అడగలేదు. నిర్మలకు కుక్క పిల్లలు ఎంత ఇష్టమో గుర్రాలుకూడా అంతే ఇష్టం. తనుకూడా స్వారీ చేయగలదు.

"దీనినికూడా అమ్మమన్నారు. ఏదో ఇన్ని రోజులు సేవ చేసింది కదా అని నేనే అమ్మలేదు." ఈ సారి తాను నవ్వాడు.

"మనిషి మొరటువాడయినా కాస్త మంచితనం ఉంది." మనసులోనే అనుకుంది కానీ, బయటకు అనలేదు. నోరు మెదపని గోవిందు మనుష్యులలో ఇంత బాగా మెలగడం మాధవుడికి ఎంతో ఆశ్చర్యంగా ఉంది.

"అన్నయ్యా! నేనుకూడా రానా?"

తన చెల్లెలేనా తనను ఇలా అడుగుతున్నది?

"ఇద్దరం వెళ్ళి గోవిందని పలకరించి వద్దామా?" బయలుదేరారు.

మసక చీకటి. మెట్ల మీదనే కూర్చుని ఎక్కడో చూస్తున్నాడు గోవిందు. ఇద్దరినీ చూచి ఉలిక్కి పడ్డాడు. కిలకిలా నవ్వింది నిర్మల.

"ఒకసారి అడవి బాతులు పట్టేందుకు వెళ్ళాను, అడవి బాతులు వండటం మా ఆవిడకు ఇష్టం. బాతను తరుముతూ తరుముతూ బాగా లోతు నీళ్ళలోకి వెళ్ళిపోయాను. పీకం దాకా తడిశాను. చివరకు బాతు దొరికిందిలే. తడిసి వచ్చినందుకు మా ఆవిడ కోప్పడింది."

"బాగా చలి వేసిందా?" అని నవ్వుతున్న నిర్మల పెదవులు ఆ చీకటి వెలుతురులో లేత గులాబి రేకుల్లా ఉన్నాయి.

'ఇటువంటి వాడికి న్యూమోనియా రాక ఏముంది?' అనుకున్నా పైకి అనలేదు మాధవుడు.

"మీరు కలిశాక ప్రపంచం మీద మోజు పెరిగింది" అంటూ తన గుర్రం మీదనుంచి దిగాడు. ఇంకో మంచి గుర్రాన్నికూడా తెచ్చాడు ఈ సారి.

"ఈ గుర్రం ఎవరిది?" అడిగాడు మాధవుడు.

"రామూకు కావాలి కదా. అందుకే కొన్నాను."

ఆ కాస్త భూమిలో వచ్చిన పంట అమ్మి దీనిని కొన్నాడు కాబోలు అని సరిపెట్టుకున్నాడు మాధవుడు.

"మాధవన్నయ్యా, నేను ఈ ముసలి గుర్రం మీద కాస్త దూరం వెళ్ళి రానా?"

వద్దని ఎలా అంటాడు "జాగ్రత్త గోవిందూ" అని స్నేహితుడిని హెచ్చరించాడే కానీ ఏమంటే చెల్లెలు ఎంత మనసు నొచ్చుకుంటుందో నని వూరుకున్నాడు. అంత పెద్ద గుర్రం మీద కూర్చున్న తన చెల్లెలు ఠీవిగా చిన్న రాణీలా ఉంది.

తానింకా అక్కడ నిలబడి ఉండగానే చెరొక గుర్రం మీద కూర్చుని చేతు లూపుతూ కను మరుగయ్యారు. ఇది మామూలు అయిపోయింది. తాను ఇంట్లో ఉన్నా, లేకున్నా రెండు గుర్రాలు రావడం, ఇద్దరూ స్వారీకి వెళ్ళడం,


క్రొత్త

సాటిలేని

కేమలిన్

పిస్టన్ పెన్నులు

మీ సమయం వృథా కాదు. సిరా వేసేటపుడు ఏమాత్రం ఇబ్బంది వుండదు. కేమలిన్ పిస్టన్ పెన్ను యొక్క నిర్మాణపు తీరు మీ పనిని ఎంతో సులభం చేస్తుంది. ఒకసారి నింపండి. తేడా గమనించండి.





పిస్టన్ ఫిల్లింగ్ పెన్ను

47

ఎడమ వైపు త్రిప్పండి—గాలి బయటికి వస్తుంది.

కుడి వైపు త్రిప్పండి. సిరా పూర్తిగా నిండుకొంటుంది



SI 791 Tel

బాగా ఎండలో తిరిగి వచ్చింది నిర్మల. దూరం నుంచే చూచి ఇంట్లోంచి బయటికి వచ్చాడు. చెల్లెలి జుట్టు చెదిరింది. గాలికి రేగినట్టుంది. ముఖం కూడా కంది అలసటగా కనబడింది. 'అలవాటు లేని పని చేస్తోంది ఈ మధ్య 'అనుకున్నాడే కానీ ఏమీ అనలేదు. చెయ్యి అందించి గుర్రం మీద నుంచి దించుకున్నాడు. రెండు గుర్రాలతో గోవిందు వెళ్ళిపోయాడు.

మరుసటి రోజు తన గదిలో ఏదో సర్దుకుంటున్నాడు మాధవుడు. కిటికీ కింద గులాబి మొక్కల దగ్గర నిలబడి మాట్లాడు కుంటున్నా రిద్దరూ. సంభాషణ వినాలనుకో లేదు. కానీ మాటలు వినబడుతున్నాయి తనకు.

"నేను చెప్పేది విను. నీవు అక్కడ ఉండలేవు" నచ్చ చెబుత న్నాడు.

"ఇలా ఎన్ని రోజులు? అక్కడే ఉంటా."

"అక్కడ ఏమీ లేదు."

"నీవున్నావు కదా?"

"నేను చాలా పేదవాడిని."

"ఫర్వాలేదులే".

"నా కేమీ ఉద్యోగం లేదు. నాకు పని చేత కాదు."

"ఏమైనా చెప్పు గోవిందూ! నేను వచ్చేస్తాను."

"మీ అన్న సంగతేం జేస్తావు?"

"అవన్నీ నాకు తెలీవు. మనం కలిసి ఉండాలిసిందే".

మాధవుడు తన చెవులను తనే నమ్మలేక పోయాడు. తన నిమ్మీ, తన బుజ్జి ఇన్ని మాట లనగలిగిందా? ఇవన్నీ తాను విని ఉండకూడదు. కాని వినబడ్డాయి కదా. ఏమైనా అంటే మనసు నొచ్చుకుంటుంది. అయినా ఒకటి స్వార్థం. తన చెల్లెలు ఎల్లప్పుడూ తన దగ్గరే ఉంటుందని ఆశించకూడదు. తగిన వారి చేతిలో పెట్టాలని ఎప్పుడూ తను అనుకుంటూనే ఉంటాడు. గోవిందు మరీ పేదటు మనిషి.

భోజనానికి రాలేదు ఆ రాత్రి. తల నొప్పిగా ఉందని గదిలోకి వెళ్ళి తలుపు వేసుకుంది. మెల్లగా తలుపు తట్టాడు. "నిమ్మీ! ఐరుగో గౌరి పాలు తీసుకు వచ్చింది. తాగేసి పడుకో". గౌరి ఎదుట అన్న కానీ చెల్లెలు కానీ ఏమీ మాట్లాడలేదు. ఏదో మందిచ్చాడు తలనొప్పికి.

మరునాటి ఉదయం అదే గులాబి మొక్కలలో పువ్వులు రాలిపోయిన కొమ్మలను ఒకటొకటే కత్తిరించి వేస్తున్నాడు. అవి మరలా చిగురించాలి. మొగ్గ తొడగాలి, పూవు పూయాలి. నిన్న జరిగిన దంతా కలయితే బాగుండును అనుకున్నాడు.

ఎదురుగుండా నిలబడింది నిర్మల. నిన్నటి విషయం అడుగుదామని అనుకుంటూ ఉండగానే తనే మొదలు పెట్టింది. చెప్పాలనుకున్న మాట చెప్పేసింది. "నేను గోవిందుని ప్రేమిస్తున్నాను". అమాయకురాలు ఎంత నిర్మొహమాటంగా అనేసింది ఈ మూడు మాటలు.

పెద్దవాడుగా తానేమనాలి? "పేదవాడు కదా, పైగా ఏమీ పనికూడా చేయటం లేదు" అని మాత్రం అనగలిగాడు. ఆమె ఇచ్చే సమాధానాలు తనకు తెలుసు. చిన్నగా నవ్వి వూరుకున్నాడు.

**కొంతలో కొంత**

**పరిశీలనా దృష్టి ఉన్నవారికి వినోదాలలోనే విజ్ఞానం, రవంత వివేకం కలుగుతాయి.** —డి. శౌరి

కాస్సేపటికి గుర్రం మీద వెడుతున్నాడు. బయలుదేరాక ఎక్కడికని చెల్లి అడగనూ లేదు. మాధవుడు చెప్పనూ లేదు. ఇద్దరి మధ్యా ఇంతటి మౌనం మొదటి సారిగా ఏర్పడింది. రోగులను చూసేందుకు ప్రతి రోజూ వెళ్ళినట్టుగానే వెంకటాపురం రోడ్డుమీద వెళ్ళాడు. చిట్టడివిలో భవంతి కనబడుతూంది. తన చెల్లెలికి చెప్పినా అర్థం చేసుకోదు. గోవిందుకు చెప్పి చూద్దామనుకున్నాడు. ఇంట్లోంచి వచ్చాడు రాము.

"గోవిందు లేడండి. ఎటో వెళ్ళాడు" ఈ మాటలు వింటూ వచ్చి కూర్చున్నాడు మాధవుడు.

"చూడు రామూ! గోవిందు గురించి నీకు అన్ని విషయాలు తెలుసునా?"

"ఎందుకండి అలా అడుగుతారు? మా ఇద్దరికీ రహస్యాలేవుంటండి?"

"అది కాదు రామూ, మనిషి స్థిమితంగా ఉంటాడా?"

"స్థిమితం కాక మతి చలించిందాండి? ఒకప్పుడు అలాగే జరిగిందనుకోండి. గదిలో పెట్టి తాళం వేశాను. నెమ్మదిగా కుదుట పడ్డాడు. అన్ని విషయాలు చూసుకోవలసి వచ్చిందండి."

"భార్యకు విడాకు లిచ్చాడా?"

"లేచి పోయిందని అందరూ అనుకుంటారు కానీ అది నిజం కాదండి."

"మరి వెళ్ళిపోలేదా?"

"భార్య చచ్చిపోయిందండి."

"రామూ నీకు సరిగా తెలుసునా? నిజం చెప్పు రామూ?

"మా చెల్లెలు నిర్మలను పెండ్లి చేసుకుంటాడా?'

"అది కుదరదండి, మళ్ళీ పిచ్చెక్కుతుందండి."

"భార్య ఎలా పోయింది?"

"ఆమె, శంకరు కలిసి పట్టుబడ్డారండి.'

"ఇద్దరూ పారిపోయారా?"

"వినండి మరి. గోవిందుకు మంచి స్నేహితుడు శంకర్. ఇద్దరూ వేటకు వెళ్ళేవారు. ఏదో ఒకటి పట్టుకొచ్చే వారు. దానిని వండటంలో కూడా ఆమెకు సాయం చేసేవారు. గోవిందు ఉన్నప్పుడు జరిగినట్టే లేనప్పుడుకూడా జరిగేది. ఇద్దరూ కలిసి పోయారు. గోవిందు ఒకసారి ఇద్దరినీ పై గదిలో చూశాడు. ఖచ్చితంగా చెప్పాడు ఇక అటు వైపు రావద్దని శంకరుతో. శంకరు వెళ్ళిపోయాడు."

"అయితే గోవిందుని భార్య శంకరుతో వెళ్ళిపోయిందన్నమాట" అనే మాధవుడికి అడ్డు తగిలాడు రాము.

"వినండి సాంతం. ఆ రాత్రి భార్యా భర్తలు చాలా సేపు వాదించుకున్నారు. అర్ధరాత్రి దాటినా మాటలు వినబడుతున్నాయి. గోవిందుది పిచ్చి కోపం. ఉదయాన్నే లేచి కాలినడకనే అడవిలోకి వెళ్ళిపోయాడు. ఉదయం బారెడు పొద్దెక్కింది. అడ్డ దారిన పడి వస్తున్నాడు. ఇంటికి. చెరువు కట్ట క్రింద ఎవరో పడుకున్నారు. ఎవరయి ఉంటారా అని దగ్గరికి వెళ్ళి చూస్తే ఇంకెవరు? తన భార్య, శంకరు మైమరచి ఉన్నారు. చేతిలో ఉన్న గొడ్డలితో ఇద్దరినీ దెబ్బకు చంపేశాడు. పిచ్చి కేకలు వేస్తూ ఇంటికి వచ్చాడు. అదే చోట ఇద్దరినీ మట్టి కింద వేశాము. ఆ రోజు నుండి మతి చెడింది గోవిందుకు. గదిలో పెట్టి గోవిందుని కాపాడుతూ వచ్చాను. మళ్ళీ మనలోకంలో పడ్డాడు. ఇప్పుడు ఇంకొక పెళ్ళయితే తప్పక మతి చెడుతుందండి, మీ చెల్లెలికి ఏమాత్రం సుఖముండదు. తినడానికి సరిగా తిండి కూడా ఉండదు."

"రామూ! నీవే ఏదయినా ఉపాయం చెప్పాలి. నిర్మల గోవిందును ప్రేమిస్తోంది"

"బాబూ! నా మాట వినండి. వెంటనే మీ చెల్లెలిని తీసుకుని వెళ్ళిపొండి. అదొకటే ఉపాయం."

మాధవుడికి, గోవిందుడి మీద చాలా కోపం వచ్చింది. త్వరగా ఇల్లు చేరుకుని ఇవన్నీ చెల్లెలికి చెప్పాలి. ఆమె మనసు మళ్ళించాలి. గుర్రాన్ని గట్టిగా అదిలించాడు. ఇంటి ముందర గుర్రాన్ని వదిలి పెట్టి ఇంట్లోకి జొరబడ్డాడు. హాల్లో సోఫా దగ్గర నిలబడి ఉన్నాడు గోవిందు.

"నిమ్మీ ఏదీ?" కోపంగా అరిచాడు మాధవుడు.

"పైన తన గదిలో ఉంది."

గోవిందు ఏమయ్యాడో చూడలేదు.

నాలుగు అంగల్లో మేడ మీద గదిలోకి వెళ్ళాడు

గది ఎప్పటిలాగే చిందరవందరగా ఉంది.

బల్ల దగ్గర నిలబడి ఉన్న నిర్మల తలెత్తి అన్నను చూసింది.

"నిమ్మీ!"

అప్పటిదాకా ఏడ్చిందేమో. కళ్ళు వాచినట్టున్నాయి. అనునయంగా పిలిచాడు. "చూడమ్మా నిమ్మీ!" అన్న చెప్పినదంతా వింది. ముఖంలో ఏడుపు కనబడలేదు. గంభీరత కనబడింది. అన్నీ ముందే తెలిసినట్టుంది. జీవితంలో మొదటిసారిగా మాధవుడి ఎదుట వాదించింది. పైగా గోవిందుని సమర్థించింది. 'గోవిందును ఎలా పెళ్ళాడుతావమ్మా అని అడిగితే ఏ మాత్రం తడుముకోకుండా 'మా పెళ్ళి ఎప్పుడో జరిగిపోయింది' అని సమాధానం చెప్పింది. ఇక మానవుడు చేసేదేముంది?'

• • •

'ఇదండీ కథ. కాపురానికెళ్ళింది. ఇద్దరు, ముగ్గురు పిల్లలయ్యారు. దగ్గరలో కలప డిపోలో గోవిందు సూపర్‌వైజర్‌గా కుదిరాడు. అడవి బాతులను పట్టడం గురించి ఒకప్పుడు గోవిందు చెప్పిన కథ అక్షరమయినా పొల్లుపోకుండా పిల్లలకు చెప్పుతూ ఉంటుంది. ఆ వివరాలన్నీ నాకు గుర్తు లేవు" అన్నాడు నవ్వుతూ.

"అయితే ఇప్పుడెక్కడున్నారు?"

"గోవిందు యాభై మూడో ఏట పోయాడు అదే నిమోనియాతోనే. పిల్లలూ, నిమ్మీ అదే భవంతిలో ఉన్నారు చిట్టడవిలో. రామూ చేసి పెడతాడు పనులన్నీ. రేపు మనం వెళ్ళేది అక్కడికే" అని స్నేహితునికి చెప్పాడు ఏదో రహస్యం చెప్పినట్టు. ★